నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
17 జనవరి 2024
పేజీలు 8

నమస్తే మిత్రమా!
నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే
పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?
ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి
96725 33434
మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.
86396 99985
86396 99986

# ఇంటర్‌తో ఎయిర్‌ఫోర్స్‌లో కొలువులు




**మీరు ఇంటర్ ఉత్తీర్ణులయ్యారా? దేశసేవ చేయాలనుకుంటున్నారా? అయితే ఈ నోటిఫికేషన్ మీ కోసమే. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్.. అగ్నిపథ్ స్కీంలో భాగంగా అగ్నివీర్ వాయు-01/2025 నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ వివరాలు సంక్షిప్తంగా...**

### ఎయిర్‌ఫోర్స్

- దేశరక్షణలో కీలకంగా పనిచేసే త్రివిధ దళాల్లో ఎయిర్ ఫోర్స్ ఒకటి. 1932, అక్టోబర్ 8న ప్రారంభమైంది. అంచలంచెలుగా ఎదిగి ప్రస్తుతం ప్రపంచంలో అత్యంత శక్తిమంతమైన వాయు దళాల్లో ఒకటిగా పేరుగాంచింది. ప్రతి క్షణం దేశరక్షణతోపాటు విపత్తుల సమయంలో కూడా కీలకంగా ఏఐఎఫ్ పని చేస్తుంది.

### అగ్నివీర్ వాయు-01/2025

- ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో అగ్నిపథ్ స్కీంలో భాగంగా అవివాహిత పురుష, మహిళా అభ్యర్థుల నుంచి అగ్నివీర్ వాయు-01/2025లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.
- ఈ పథకంలో భాగంగా దేశంలోని యువతకు నాలు గేండ్ల పాటు దేశ రక్షణలో భాగస్వామ్యం అయ్యే అవకాశం కల్పిస్తుంది.

**అర్హతలు:** కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ (మ్యాథ్స్, ఫిజిక్స్, ఇంగ్లిష్) సబ్జెక్టులతో ఉత్తీర్ణులై ఉండాలి. లేదా కనీసం 50 శాతం మార్కులతో ఇంజినీరింగ్ డిప్లొమా (మెకానికల్, ఎలక్ట్రికల్, కంప్యూటర్ సైన్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్ టెక్నాలజీ, ఐటీ, ఆటోమొబైల్) బ్రాంచీల్లో ఉత్తీర్ణతతోపాటు ఇంగ్లిష్ సబ్జెక్టులో కనీసం 50 శాతం మార్కులు రావాలి. లేదా కనీసం 50 శాతం మార్కులతో రెండేండ్ల వొకేషనల్ కోర్సు (విత్ నాన్ వొకేషనల్ సబ్జెక్టులు- మ్యాథ్స్, ఫిజిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి. ఇంగ్లిష్ సబ్జెక్టులో కనీసం 50 శాతం మార్కులు వచ్చి ఉండాలి. కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ లేదా తత్సమాన కోర్సులో ఏ స్ట్రీమ్‌లో అయినా ఉత్తీర్ణతతోపాటు కనీసం 50 శాతం మార్కులతో ఇంగ్లిష్ సబ్జెక్టు ఉత్తీర్ణత.

**వయస్సు:** 2004, జనవరి 2 నుంచి 2007, జూలై 2 మధ్య జన్మించి ఉండాలి.

**నోట్:** అవివాహిత పురుష/మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులు

**శారీరక ప్రమాణాలు:** పురుష అభ్యర్థులు- కనీసం 152.5 సెం.మీ ఎత్తు ఉండాలి. ఛాతీ 77 సెం.మీ ఉండాలి. గాలి పీల్చినపుడు కనీసం 5 సెం.మీ. వ్యాకోచించాలి. ఎత్తుకు తగ్గ బరువు ఉండాలి.

- మహిళా అభ్యర్థులు అయితే 152 సెం.మీ. ఎత్తు ఉండాలి. ఎత్తుకు తగ్గ బరువు ఉండాలి.

### ఎంపిక విధానం

- ఫేజ్-1లో ఆన్‌లైన్ రాతపరీక్ష, ఫేజ్-2లో ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, అడాప్టబిలిటీ టెస్ట్-1, అడాప్టబిలిటీ టెస్ట్-2, ఫేజ్-3లో మెడికల్ ఫిట్‌నెస్ టెస్ట్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ద్వారా ఎంపిక చేస్తారు.

### ఆన్‌లైన్ టెస్ట్

- ఇంటర్ సైన్స్ అభ్యర్థులకు మ్యాథ్స్, ఫిజిక్స్, ఇంగ్లిష్ సబ్జెక్టుల నుంచి ప్రశ్నలు ఇస్తారు
- పరీక్ష కాలవ్యవధి 60 నిమిషాలు
- ఇంటర్‌లో సైన్స్ స్ట్రీమ్ కానివారికి ఇంగ్లిష్, రీజనింగ్, జనరల్ అవేర్‌నెస్ నుంచి ప్రశ్నలు ఇస్తారు. వీరికి పరీక్ష సమయం 45 నిమిషాలు

**నోట్:** ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. నెగెటివ్ మార్కింగ్ విధానం ఉంది. ప్రతి తప్పు జవాబుకు 0.25 మార్కులు కోతవిధిస్తారు.

- ఫేజ్-1లో వచ్చిన మార్కుల ఆధారంగా ఫేజ్-2కు అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

### ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్ (పీఎఫ్‌టీ)

- పీఎఫ్‌టీ-1లో 1.6 కి.మీ దూరాన్ని పురుషులు 7 నిమిషాల్లో, మహిళలు అయితే 8 నిమిషాల్లో పరుగెత్తాలి.

### పీఎఫ్‌టీ-2లో పురుష అభ్యర్థులు..

- నిమిషంలో 10 పుష్‌అప్‌లు
- నిమిషంలో 10 సిట్ అప్‌లు
- నిమిషంలో 20 Squats చేయాలి

### మహిళా అభ్యర్థులు..

- 90 సెకండ్లలో 10 సిట్ అప్‌లు, నిమిషంలో 20 Squats చేయాలి.

**నోట్:** పీఎఫ్‌టీ-1, 2లో అర్హత సాధించిన వారికి అడాప్టబిలిటీ టెస్ట్-2 నిర్వహిస్తారు.

- అగ్నివీర్ వాయు కింద ఎంపికైన అభ్యర్థులకు నాలుగేండ్లు కాలానికి తీసుకుంటారు.
- వీరికి మొదటి ఏడాది నెలకు రూ.30 వేలు ఇస్తారు. రెండో ఏడాది నెలకు రూ.33 వేలు, మూడో ఏడాది నెలకు రూ.36,500/-, నాలుగో ఏడాది నెలకు రూ.40 వేలు ఇస్తారు.

**నోట్:** నాలుగేండ్ల సర్వీస్ తర్వాత సుమారు 10 లక్షలు అభ్యర్థులకు ఇస్తారు.

**ముఖ్యతేదీలు**

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
**చివరితేదీ:** ఫిబ్రవరి 6
**ఆన్‌లైన్ టెస్ట్ తేదీ:** మార్చి 17
**వెబ్‌సైట్:** https://agnipathvayu.cdac.in/AV